ఎమ్మెల్యేను కలిసిన ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి



ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా విజయం సాధించిన నవీన్‌కుమార్‌రెడ్డి బుధవారం ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌ను కలిశారు. స్థానిక నాయకుడు ఎద్దుల మాధవరెడ్డితో కలిసి మైలార్‌దేవ్‌పల్లిలోని ఎమ్మెల్యే నివాసానికి వచ్చి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.
-మైలార్‌దేవ్‌పల్లి

ఎయిర్‌గన్, పిస్టల్ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ

ఖైరతాబాద్, జూన్ 12: ఎయిర్ గన్, పిస్టల్ చాంపియన్‌షిప్ పోటీల్లో నగరానికి చెందిన విద్యార్థినులు సత్తా చాటారు. గోవాలో ఈనెల 7,8 తేదీల్లో ఎయిర్‌గన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. అంగదర్ 14, 12 విభాగాల్లో నగరానికి చెందిన భూక్యా సోనాలిసా, మోనాలిసా బంగారు పతకాన్ని సాధించారు. అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు లవకుమార్‌జాదవ్ పతకాలను అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ భువనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రావెల్ బస్సు బీభత్సం..

వెంగళరావునగర్: అతివేగంతో దూసుకొచ్చి అదుపుతప్పిన ట్రావెల్ బస్సు బీభత్సం సృష్టించింది. అమీర్‌పేట్ మైత్రివనం సిగ్నల్ వద్ద బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. భిక్షాటన చేసుకొనే స్వరూప (29)తో పాటు ఆమె కుమార్తె లోకేశ్వరి (4)పైకి బస్సు దూసుకొచ్చింది. ప్రమాదంలో తల్లీబిడ్డలు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స కోసం దవాఖానకు తరలించారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మోగిన బండిగంట.. పుస్తకాలు పంపిణీ

- మొదటి రోజు 73 శాతం విద్యార్థుల హాజరు
- పలు పాఠశాలల్లో పాఠ్య, నోటు పుస్తకాల పంపిణీ
- పలు చోట్ల లోపించిన పరిశుభ్రత

నార్సింగిలో పుస్తకాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్

శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మణికొండ, జూన్ 12: మొదటి రోజు పాఠశాలలు ప్రారంభమైయ్యాయి. విద్యార్థులకు మొదటి రోజు నోటు, పాఠ్య పుస్తకాలతో పాటు ఏకరూప దుస్తులను పంపిణీ చేస్తామని విద్యా శాఖ తెలిపింది. కానీ మొదటి రోజు అక్కడక్కడ నోటు, పాఠ్యాంశం పుస్తకాల పంపిణీ తప్ప ఎక్కడా యూనిఫాం పంపిణీ కనిపించలేదు. అపరిశుభ్రతతో తరగతుల దర్శనమిచ్చాయి. ఆట ప్రాంగణాల్లో సైతం పిచ్చి మొక్కలు తొలగించక పోవడం గమనార్హం. మణికొండ ప్రభుత్వ జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం విద్యార్థులు అత్యధిక శాతం హాజరయ్యారు. మున్సిపల్ వైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, విద్యా కమిటీ చైర్మన్లు కలిసి విద్యార్థులకు పాఠ్యాంశ, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థి దశ నుంచే తమ లక్ష్యాలు ఎంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ అన్నారు. కౌన్సిలర్లు కె.రామకృష్ణారెడ్డి, లక్ష్మినారాయణ, వందననాగేశ్, శ్వేతా రవికాంత్‌రెడ్డి, మీన ముత్యాలు, ప్రధానోపాధ్యాయులు నిరంజన్, కోఆప్షన్ సభ్యులు తాజుద్దీన్ పాల్గొన్నారు.

నార్సింగి

జిల్లా పరిషత్ పాఠశాలలో..

నార్సింగి జెడ్పీహెచ్ఎస్‌లో పాఠ్యాంశ, నోటు పుస్తకాలను మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్, వైస్ చైర్మన్ విజయ్‌బాబులు హాజరై విద్యార్థులకు అందజేశారు. మంచిరేవుల, కోకాపేట్ గ్రామాల్లో ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లోనూ పుస్తకాలను అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు. కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలను బడిలో చేర్పించాలి

శంషాబాద్ రూరల్: బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ పిలుపునిచ్చారు. శంషాబాద్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను పంపిణీ చేశారు. కౌన్సిలర్ రేఖ గుప్త పాల్గొన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీతోపాటు మండలంలోని గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి ప్రతి విద్యార్థిని పాఠశాలకు పంపించాలని అవగాహన కల్పించారు.

శంషాబాద్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న వైర్‌పర్సన్ సుష్మ

మణికొండలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి

రైతులను ఆదుకోవడం కోసం కృషి చేస్తున్నట్లు మల్కారం సహకార సంఘం చైర్మన్ బుర్కుంట సతీశ్ తెలిపారు. బుధవారం శంషాబాద్ మండలంలోని మల్కారం సహకార సంఘం కార్యాలయంలో రైతులకు దీర్ఘకాలిక రుణాల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నలుగురు రైతులకు రూ.7 లక్షల రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ ప్రభుసాగర్, డైరెక్టర్లు కాసుల బాల్‌రాజ్‌గౌడ్, పండి లక్ష్మీకృష్ణారెడ్డి, హిరేకార్ శివాజీ, భోనగిరి సత్తయ్య, సహకార సంఘం సిబ్బంది రైతులు పాల్గొన్నారు. **– శంషాబాద్ రూరల్**



శ్మశానవాటికను అధునాతన పద్ధతిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు ప్రారంభించామని మణికొండ మున్సిపలిటీ చైర్మన్ నరేందర్‌ముదిరాజ్ అన్నారు. 14వ వార్డులోని ఎస్సీ శ్మశానవాటికను

బుధవారం కమిషనర్ ప్రదీప్, డీఈ దివ్యజ్యోతి, ఏఈ మౌనికలతో కలిసి సందర్శించి పరిశీలించారు. చైర్మన్ మాట్లాడుతూ మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రణాళిక రూపొందించాలని అన్నారు. దహన సంస్కారాలకు వచ్చే వారికి ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. బెంచీలు, బాత్‌రూమ్స్, స్నానాల గదులు, గ్రీనరీ సమకూర్చుతామన్నారు. త్వరంలోనే సర్వే చేసి ప్రహరీ నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాలాల నరేశ్, కౌన్సిలర్ లక్ష్మినారాయణ, కోఆప్షన్ సభ్యులు తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. **- మణికొండ**

ఇన్నోవేటర్స్ ఫెస్ట్‌లో నమూనాలు తిలకిస్తున్న టీ హబ్ సీఈవో శ్రీనివాస్‌రావు

వినూత్న ఆలోచనలకు చేయూత ఇస్తాం

బంజారాహిల్స్, జూన్ 12: సృజనాత్మక ఆలోచనలను కలిగి ఉండి వినూత్న ఆవిష్కరణలపై ఆసక్తి కలిగిన విద్యార్థులకు టీ హబ్ ద్వారా మంచి అవకాశాలు అందజేస్తామని టీ-హబ్ సీఈవో శ్రీనివాస్‌రావు మహంకాళి అన్నారు. బంజారాహిల్స్‌లోని సుల్తాన్ ఉల్ ఉలూమ్ ఎడ్యుకేషన్ సొసైటీలోని ఎస్‌యూ నాలెడ్జ్ హబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ఇన్నోవేటర్స్ ఫెస్ట్'ను ఆయన ప్రారంభించారు. ఇన్నోవేషన్, స్టార్టప్, హెల్త్ కేర్ విభాగాల్లో విద్యార్థులు రూపొందించిన పలు నమూనాలను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సృజనాత్మక ఆలోచనలతో ఆవిష్కరణలపై దృష్టి పెట్టేలా తీర్చిదిద్దాలని సూచించారు. ఇన్నోవేటివ్ ఐడియాలు కలిగి ఉన్న వారు ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా మారడంలో టీ హబ్ సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మహ్మద్ వలీవుల్లా, గౌరవ కార్యదర్శి జాఫర్ జావెద్, జోగేందర్ తనికెళ్ల, డాక్టర్ అబ్దుల్ ముఖీద్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాలను సాధించేందుకు అహర్నిశలు కృషి చేయాలని మణికొండ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు కూచికుల్ల నరేందర్ రెడ్డి, కాందాడా శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మణికొండ ప్రాంతానికి చెందిన మెరిట్ రెడ్డి విద్యార్థికి రూ.50 వేలు అందజేశారు. వారు మాట్లాడుతూ రెడ్డి సమాజిక వర్గంలో అనేక మంది పేదలు ఉన్నారన్నారు. తిరుమల్‌రెడ్డి కుటుంబానికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో శ్రీపతిరెడ్డి, రామసుబ్బారెడ్డి, శరత్ రెడ్డి, బాల్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రమణరెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **- మణికొండ**

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

హిమాయత్‌నగర్‌లో క్యారం బోర్డ్ ఆడుతున్న డాక్టర్ హేమలత

హిమాయత్‌నగర్, జూన్ 12: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అంబర్‌పేట సర్కిల్-16 ఏఎంహెచ్‌వో డాక్టర్ హేమలత అన్నారు. పారిశుధ్య ప్రమాణాలు పెంచేందుకు పత్రిఒక్కరు కృషిచేయాలని అన్నారు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని చెత్త వేసే ప్రాంతంలో క్యారం బోర్డ్ ఆడుతూ అవగాహన కల్పించారు. ఇంటింటికీ వచ్చే స్వచ్ఛ ఆటోలోనే చెత్త వేయాలని, బస్తీలు, కాలనీలు పరిశుభ్రంగా ఉండేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎస్ఎస్ తిరుపతినాయక్, జవాన్ లక్ష్మినారాయణ, ఎస్ఎఫ్ఏలు సతీశ్ చంద్ర, అర్జున్, ఎం.శ్రీనివాస్, విష్ణు, దేవా, సీహెచ్ సోమయ్య, మధు, కామేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో సత్తాచాటాలి

బాలికలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న డాక్టర్ ఆనంద్

హిమాయత్‌నగర్, జూన్ 12: విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని ఎంచుకున్న రంగంలో కృషి, పట్టుదలతో సత్తాచాటాలని బంజారా మహిళా సొసైటీ సభ్యులు డాక్టర్ ఆనంద్, హరిప్రియ సూచించారు. బుధవారం గ్రేటర్‌తో పాటు నల్గొండ, రంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ స్కూల్‌లో చదివిన 9కి పైగా జీపీఏ సాధించిన పేద బాలికలకు ఆర్థిక సహాయం అందజేశారు. వారు మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో ఆర్థిక సహాయం అందజేసినట్లు చెప్పారు. విద్య, నైపుణ్యంతోనే ఆర్థిక పరిపుష్టి సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సుజాత, డాక్టర్ పూర్ణిమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావుకు బుధవారం ఖైరతాబాద్ బడా గణేశ్ ప్రాంగణంలో అఖిలపక్ష పార్టీల నేతలు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మహేశ్‌యాదవ్, ఎస్‌కే షరీఫ్, నగేశ్, పృథ్వీరాజ్, సురేశ్, రాజేందర్‌యాదవ్, అజయ్, సంజీవ్, సుధాకర్, ఎన్.శివ, పూస మురళి పాల్గొన్నారు. **- ఖైరతాబాద్**

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సుల్తాన్‌బజార్: మానసిక చికిత్సాలయంలో విధులు నిర్వహిస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ నాల్గవ తరగతి కేంద్ర సంఘం అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం సూపరింటెండెంట్ ఉమాశంకర్‌కు వినతిపత్రం అందజేశారు. అటెండర్ నుంచి జూనియర్ అసిస్టెంట్ పదోన్నతులు, ఇంక్రిమెంట్ల సమస్యలు పరిష్కరించాలని సూపరింటెండెంట్ దృష్టికి తీసుకువచ్చారు. సంఘం నేత సత్యనారాయణ పాల్గొన్నారు.

నేల తడిచిన తర్వాతే సాగు చేయండి

- రిజిస్ట్రార్ డాక్టర్ రఘురామిరెడ్డి

వ్యవసాయ యూనివర్సిటీ, జూన్ 12: రుతుపవనాలు రాష్ట్రమంతా విస్తరించాయని, నేల తడిచిన తర్వాతే సాగుచేయాలని రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ప్రొ.జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ వర్సిటీ రిజిస్ట్రార్, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ (డీఆర్) రఘురామిరెడ్డి సూచించారు. ఈసారి వర్షాలు సాధారణం కన్నా, ఎక్కువ కురిసే అవకాశాలున్నట్లు తెలిపారు. స్థానిక వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలతో రైతులు సాగు చేయాలన్నారు. వరి వేయడానికి పచ్చి రొట్ట పంటలు జనుము, జీలుగ, సాగుచేస్తే నేల సారానికి దోహద పడుతుందన్నారు. చీడ పీడలను తట్టుకునే శక్తి మొక్కకు వస్తోందన్నారు. పశువుల పేడ తక్కువగా ఉన్నందున ప్రత్యన్యాయంగా పచ్చిరొట్ట పంటను సాగు చేయాలని సూచించారు. వరిని జూన్ 20 వరకు, మధ్యకాలిక రకాలను జూలై10వ రకు స్వల్పకాలిక రకాలను జూలై మొదటి వారం నుంచి చివరి వరకు నారు పొలంలో నాటవచ్చన్నారు. తెలంగాణ సోన ఆర్ఎన్ఆర్ 15048 రకం జూన్ మొదటి వారంలో నారు పోసి ఉంటే ఎక్కువ ఎత్తు పెరిగి ఆలస్యంగా పూతకు వస్తుందన్నారు. పంట నేలపై వాలుతుందన్నారు. తెలంగాణ సోన రకం జూలై మొదటి వారం నుంచి నారు పోయాలన్నారు. సమగ్ర ఎరువులు యాజమాన్య పద్ధతులు మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వాడాలని సూచించారు.

లేడీస్ హాస్టల్‌లో బంగారు గొలుసు చోరీ

వెంగళరావునగర్, జూన్ 12: హాస్టల్ లాకర్‌లో దాచిన బంగారు గొలుసు చోరీకి గురైన సంఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వెంగళరావునగర్ శ్రీదుర్గా లేడీస్ హాస్టల్‌లో ఉండే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ పి.ద్రాక్షవల్లి(26) 2తులాల బంగారు చైన్‌ను లాకర్‌లో దాచుకుంది. ఈనెల 8న లాకర్ తెరిచాక.. ఆమె బాత్రూంకు వెళ్లింది. ఆ సమయంలో స్వీపర్ లక్ష్మి ఉందని, గది శుభ్రం చేస్తున్నాని, రెండు నిముషాలు ఆగాలని చెప్పింది. తెల్లవారు జామున చూసుకుంటే చైన్ కనిపించలేదు. స్వీపర్ లక్ష్మిపై అనుమానం ఉందని బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వెంకటేశ్వర కోఆపరేటివ్ సొసైటీ నూతన కమిటీ

బంజారాహిల్స్, జూన్ 12: బంజారాహిల్స్ రోడ్ నం.12లోని శ్రీవెంకటేశ్వర కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ (ఎమ్మెల్యే కాలనీ) నూతన కమిటీ ఎన్నికల్లో ఎమ్మెల్యే కాలనీ వెల్ఫేర్ ప్యానెల్ విజయం సాధించింది. బుధవారం ఎమ్మెల్యేకాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ అధ్యక్షుడిగా టి.నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఉదయ్‌కుమార్‌రెడ్డి, కోశాధికారిగా సి.సరళ రాజ్యలక్ష్మి ప్రమాణస్వీకారం చేశారు. కమిటీ సభ్యులుగా కె.లింగయ్య, కె.ప్రతిమ, వి.రిథిమ, ఎర్రం గడ్డ రమేశ్‌రెడ్డి, విజయ్‌కుమార్, మహ్మద్ ఆజంఖాన్ నియమితులయ్యారు. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన డిప్యూటీ రిజిస్ట్రార్.. నారాయణరెడ్డికి నియామకపత్రాన్ని అందజేశారు.

ఎన్నికల్లో విజయం సాధించిన వెంకటేశ్వర కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు నారాయణరెడ్డి తదితరులు

ఫిల్లింగ్ స్టేషన్ సిబ్బంది దాడి

వెంగళరావునగర్, జూన్ 12: ఆటోలో గ్యాస్ నింపుకొనేందుకు వెళ్లిన డ్రైవర్‌పై ఫిల్లింగ్ స్టేషన్ సిబ్బంది దాడికి పాల్పడిన సంఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. నార్సింగికి చెందిన ముదావత్ శివ ఆటోలో గ్యాస్ నింపేందుకు అమీర్‌పేట్ మైత్రివనం సమీపంలోని ఫిల్లింగ్ స్టేషన్‌కు వెళ్లాడు. అక్కడి కార్మికుడు దురుసుగా ప్రవర్తించి దూషించాడు. అంతలో మరికొందరు సిబ్బంది శివపై దాడిచేశారు. గ్యాస్ గన్‌తో ముఖంపై, చెవిపై కొట్టి గాయపరిచినట్లు బాధితుడి అన్న హన్మంతు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తీవ్రంగా గాయాలపాలైన శివను చికిత్స కోసం దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సీజనల్ వ్యాధులపై సమర శంఖం

జూబ్లీహిల్స్, జూన్ 12: సీజనల్ వ్యాధులపై జీహెచ్ఎంసీ సమర శంఖం పూరించింది. దోమల నివారణకు స్పెషల్ డ్రైవ్ ప్రారంభించింది. బుధవారం వెంగళరావునగర్ డివిజన్‌లో కార్పొరేటర్ దేదీప్యవిజయ్ దోమల నివారణకు కరపత్రాలు విడుదలచేసి నీటి సంపులు, ట్యాంకుల్లో దోమల నివారణ మందు వేసే పనులను ప్రారంభించారు. యూసుఫ్‌గూడలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, కార్పొరేటర్ రాజ్‌కుమార్ దోమల నివారణ కోసం ర్యాలీ, ఇంటింటికీ అవగాహన కార్యక్రమాలను ప్రారంభించారు. జీహెచ్ఎంసీ ఇబ్బంది ఇంటింటికీ వెళ్లి వినియోగంలోలేని డ్రమ్ములు, టైర్లు, పాత కూలర్లు తదితర వస్తువుల్లో నీటిని తొలగించారు. ఎంటమాలజీ ఏఈ సావిత్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూసుఫ్‌గూడ సర్కిల్ మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో మొదలైన సందడి

- పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ

బంజారాహిల్స్/హిమాయత్‌నగర్/జూబ్లీహిల్స్/ఎర్రగడ్డ, జూన్ 12: వేసవి సెలవుల అనంతరం ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల్లో పాఠశాలలు బుధవారం తెరుచుకున్నాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, సోమాజిగూడ, ఖైరతాబాద్, హిమాయత్‌నగర్ డివిజన్లలో తొలిరోజున పుస్తకాలు, యూనిఫామ్స్, నోట్‌బుక్స్ పంపిణీని ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. బంజారాహిల్స్ రోడ్ నం.12లోని ఎన్‌బీటీనగర్ ప్రభుత్వ పాఠశాలలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, వెంకటేశ్వరకాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి బంజారాహిల్స్ రోడ్ నం.7లోని ప్రభుత్వ పాఠశాలలో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ ఫిలింనగర్ రౌండ్‌టేబుల్ స్కూల్‌లో, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి ఎర్రమంజిల్ పాఠశాలలో పుస్తకాల పంపిణీ ప్రారంభించారు.

హిమాయత్‌నగర్ జోన్ డిప్యూటీ విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి హైదర్‌గూడలోని ప్రభుత్వ సెయింట్ పీటర్స్ స్కూల్‌లో యూనిఫాం, పాఠ్యపుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఐఓఎస్ సుమన్, ప్రధానోపాధ్యాయులు అస్మానసీన్, రమణ దేవి, జేవీకే శర్మ, అమ్మ ఆదర్శ స్కూల్ చైర్మన్ అర్చన పాల్గొన్నారు.

ఎన్‌బీటీనగర్‌లో మేయర్ విజయలక్ష్మి

హైదర్‌గూడలో కార్పొరేటర్ మహాలక్ష్మి..

రహ్మత్‌నగర్‌లో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, జవహర్‌నగర్ పాఠశాలలో వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్యవిజయ్, యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్ పాఠశాలలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, కార్పొరేటర్ రాజ్‌కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. డిప్యూటీ ఐఓఎస్ శ్రావణ్‌కుమార్, యూసీడీ డీపీఓ వెంకటకిషన్‌రావు, హైస్కూల్ హెచ్ఎంలు పరమేశ్వరమ్మ, శాంత రాథోడ్, ప్రైమరీ హెచ్ఎంలు పద్మజ, శ్రీదేవి యూనిఫాంలు పుస్తకాలు పంపిణీ చేశారు. వెంగళరావునగర్ బీఆర్ఎస్ నాయకులు విజయ్, వేణు, మాజీ కార్పొరేటగర్ శ్యామ్‌రావ్, అంజనేయులు యాదవ్, అప్సర్, పూజారి బాలు, పవన్, మహమూద్, బాలు, యూసుఫ్‌గూడ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నర్సింగ్‌దాస్, నాయకులు గీతగౌడ్, అమ్మాజీ, నాగరాజు, శరత్, నాగ, గోపాలస్వామి, ధర్మారావు, ఫయీం, కమ్యునిటీ ఆర్గనైజర్లు ప్రశాంత్, వెంకటయ్య, శ్రీనివాసరావు, ఆర్పీలు, ఎస్ఎల్ఎఫ్ ప్రతినిధులు, జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

కనీస వసతులు కల్పించాలి

బోరబండ డివిజన్ వీకర్‌సెక్షన్ జ్యోతినగర్‌లోని ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలల్లో పంపిణీ చేశారు. హెచ్ఎం ప్రమీలారాణి, మహ్మద్‌యూసుఫ్, ఉపాధ్యాయులు అజీజుద్దీన్, బసవలింగప్ప, అమీనాఅక్తర్, అనీస్, జరీనా, ఫర్జానా, తాజ్ పాల్గొన్నారు.

రహ్మత్‌నగర్‌లో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

జ్యోతినగర్ ఉర్దూ మీడియం పాఠశాలలో..

ఆటో డ్రైవర్ అదృశ్యం

మహ్మద్‌గౌస్

ఎర్రగడ్డ, జూన్ 12: ఆటో డ్రైవర్ కనిపించకుండా పోయిన సంఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. బోరబండకు చెందిన మహ్మద్‌గౌస్(58) ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మంగళవారం ఉదయం పని మీద బయటకు వెళ్లిన గౌస్ తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

కబ్జా నుంచి కాపాడాలి

శంషాబాద్ రూరల్, జూన్ 12: చెరువును కబ్జా నుంచి కాపడాలని బుధవారం మండలంలోని మదన్‌పల్లికి చెందిన కమ్మరి వెంకటేశ్‌తో పాటు పలువురు తహసీల్దార్ ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ మదన్‌పల్లి రెవెన్యూలో గార్వోని కుంట సర్వే నంబర్ 8లో 2 ఎకరాల 30 గుంటల విస్తీర్ణంలో చెరువు ఉంది. సగానికి పైగా కబ్జా చేసి ఆక్రమించుకున్నట్లు ఫిర్యాదు చేశామని వివరించారు. చెరువును కాపాడాలని డిమాండ్ చేశారు. స్పందించిన తహసీల్దార్ రికార్డుల ప్రకారం చెరువు భూమిని పరిశీలించి, కబ్జా చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

BEFORE THE STATE COMMISSION CONSUMER DISPUTES RED - REDRESSEL AT : HYDERABAD.
F.A.No. 360 of 2023

Between:
Abdul Jabbar Bahadur
S/o. Ahmed Hussain,
Aged 75 Years, Retired
R/o. SRT 114, First Floor,
Sanathnagar, Hyderabad.
...Appellant/Complainant.
And

The Chairman Karvy Stock Broking Ltd.
Rep. by Partha Sarathi
D.No.12-2-826/A/27, Jubilee Hills,
Beside Hutch Show Room,
Hyderabad-33.
...Respondent/opposite party.

NOTICE

Please take notice that the above named Appellant/Complainant, have filed the above case in the above State Commission for compensation from the Respondent/opposite party. The State Commission please order to sent the notice to the opposite party by way of paper publication in the Telangana of Namaste Telangana Daily News Paper, order dated 24-4-2024, for it is appearance. The State Commission directed to respondent to be appear on dated 19-6-2024 at 10:30 A.m. either person or through his counsel, otherwise the matter will be decided as per law, by the order this State Commission.

//BY ORDER OF THE COURT//
Sd/- MOHAMMED NAYEEMUDDIN
Advocate High Court of Telangana,
Office: 11-3-716, New Mallepally,
Hyderabad-500001. Ph: 9849786861